Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 99 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం14-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లుగా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

**ఢిల్లీ :** వాస్తవానికి సముద్రాలపై ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. భూభాగం పై వాతావరణాన్ని అవి తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి.ఉదయం ఏడు గంటలకు బయటికి వెళ్తే నెత్తి భగ్గుమంటోంది. సాయంత్రం అయినప్పటికీ వేడి తగ్గడం లేదు. మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదు కానీ ఇప్పటికైతే ఎండ చుక్కలు చూపిస్తోంది.. అయితే సాధారణంగా ఎండాకాలంలో ఎండలు అనేవి తీవ్రంగా ఉంటాయి. మహా అయితే 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ ఉంటాయి. కానీ ఏకంగా 46 డిగ్రీలకు మించిపోతే దాన్ని ఏమనాలి? రోజుకు పదుల సంఖ్యలో వడదెబ్బ మృతులు పతాక శీర్షికలుగా వార్తలు కావడాన్ని ఏ విధమైన విషయంగా చెప్పుకోవాలి? అయితే ఈ ఎండలు ఓ పది రోజుల్లో నెలలోనో ఉండవట! వచ్చే ఐదు సంవత్సరాలు భూగోళం ఇలా నిప్పుల కొలిమిలాగా మండుతూనే ఉంటుందట. ఇది చెప్పింది ఎవరో కాదు.. సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి.



# ఏమిటీ ఈ ఏళ్నినో?

# ప్రపంచం ఎందుకు భయపడుతోంది?

**46 డిగ్రీలకు మించి.**

గత కొద్ది రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు మించి పోతున్నాయి. మొన్నటికి మొన్న భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం లో ఉష్ణోగ్రత 46 డిగ్రీలకు మించి రికార్డు అయింది. అయితే ఈ అసాధారణ వేడుక రెండు కారణాలు ఉన్నాయని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఒకటి గ్లోబల్ వార్మింగ్. మరొకటి ఎల్ నినో.. వాస్తవానికి ఇవి రెండు కొత్తవి కాకపోయినప్పటికీ.. ఇప్పుడు చూపిస్తున్న అనుకోని పరిణామాలు పర్యావరణవేత్తలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కేవలం భారత దేశంలో మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంటుందనే అధ్యయనాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

**ఏమిటి ఈ ఎల్ నినో..**

వాస్తవానికి సముద్రాలపై ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. భూభాగం పై వాతావరణాన్ని అవి తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి. భూగోళంపై భారీ విస్తీర్ణంలో విస్తరించి ఉన్న పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు భూభాగాలపై ఉష్ణోగ్రతలను, వర్షపాతాలను తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి. పసిఫిక్ సముద్రంలో భూమధ్యరేఖ వెంబడి స్థిరంగా వీచే పవనాలను వ్యాపార పవనాలు అని పిలుస్తుంటారు. పరిస్థితులు సాధారణంగా ఉన్నప్పుడు పసిఫిక్ సముద్రంలో భూమధ్యరేఖ వెంబడి ఈ వ్యాపార పవనాలు ఉత్తరార్ధ గోళంలో ఈశాన్యం నుంచి నైరుతి వైపు, దక్షిణార్ధ గోళంలో నైరుతి నుంచి ఈశాన్య వైపు వీస్తూ ఉంటాయి. ఆసియా ప్రాంతంలోని సముద్ర జలాల్లోకి వేడి నీటిని తీసుకొచ్చేది, మన దేశంలోకి జూన్లో నైరుతి దిశ నుంచి ప్రవేశించే రుతుపవనాలు ఇవే. అయితే కొన్నిసార్లు పసిఫిక్ మహాసముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే పెరిగిపోతాయి. ఈ పరిస్థితినే ఎల్ నినో పిలుస్తూ ఉంటారు. ఈ పరిస్థితి ఏర్పడినప్పుడు వేడి నీరు పశ్చిమానికి, చల్లని నీరు తూర్పు వైపు కదులుతాయి. ఈ ప్రభావంతో వ్యాపార పవనాలు బలహీనపడతాయి. దీంతో భారత్ లోకి నైరుతి రుతుపవనాల రూపంలో వచ్చే ఈ పవనాలు తక్కువ వర్షపాతాన్ని ఇస్తాయి. వర్షపాతం తగ్గిపోవడంతో భూభాగం పై కరువు పరిస్థితులు ఏర్పడి, ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

**తక్కువ ఉపరితల ఉష్ణోగ్రతలు నమోదైతే...**

ఇలా కాకుండా పసిఫిక్ మహాసముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ కంటే తక్కువగా నమోదైతే దానిని లానినో అంటారు. ఈ పరిస్థితులతో వ్యాపార పవనాలు మరింత బలపడతాయి. అవి ఈశాన్యం వైపు కదిలి భారత దేశంలో నైరుతి రుతుపవనాలు రూపంలో ప్రవేశించి భారీ వర్షపాతాన్ని ఇస్తాయి. గత మూడు సంవత్సరాలుగా పసిఫిక్ మహాసముద్రం పై లానినో పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ లానినో గత ఏడాది సెప్టెంబర్ తో పూర్తయిపోయింది. ఇప్పుడు ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో వచ్చే నెలలో భారత్ లోకి ప్రవేశించే నైరుతి పవనాలు సాధారణం కంటే తక్కువ వర్షపాతాన్ని ఇచ్చే అవకాశం ఉన్నట్టు అని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రభావం 2027 వరకు కొనసాగుతుందని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. దీనివల్ల భారత్ లాంటి పలు దేశాల్లో కరువు పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరిస్తోంది. ఇక ఉష్ణోగ్రతలు సాధారణ కంటే అధికంగా నమోదవుతాయని చెబుతోంది.

**గ్లోబల్ వార్మింగ్..**

ఇక ఎల్ నినో కు గ్లోబల్ వార్మింగ్ తోడు కావడంతో వాతావరణంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 1850బి1900 మధ్యకాలంతో పోలిస్తే దాదాపు రెండు డిగ్రీల చంటిగాడు ఉష్ణోగ్రతలు పెరిగినట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ధ్రువాల వద్ద మంచు కరిగిపోయి సముద్ర మట్టాలు పెరిగిపోతున్నాయి. మరోవైపు తీవ్రమైన ఎండ, వడగాలులు పెరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఈ పరిస్థితి పునరావృతం కాకుండా ఉండేందుకు 2015లో పారిస్ పేరుతో ప్రపంచ దేశాలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీనిని అమలు చేయడంలో మాత్రం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఆ ఫలితాన్ని ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనుభవిస్తున్నారు.



# బాలికల హాస్టల్ లో అల్పాహారం తిన్న 30 మంది విద్యార్థులు అస్వస్థత

అసలే ఎండాకాలం విద్యార్థులకు మంచి నీరు మంచి ఆహారం అందించాలి లేకుంటే డిహైడ్రేషన్ అయి ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు చనిపోయే అవకాశాలు కూడా ఉంటాయి. గతంలో కూడా హాస్టల్లో నాసిరకమైన హారం తిని ఫుడ్ పాయిజన్ అయి ఎంతోమంది విద్యార్థులు చనిపోయారు దీనిపైన అప్పుడు ప్రభుత్వం పైన హైకోర్టు సీరియస్ అయ్యింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ప్రతి హాస్టల్లో మంచి ఆహారాన్ని అందించే విధంగా చూడాలని ప్రతి హాస్టల్ ను సందర్శించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు అప్పటినుంచి ఇప్పటివరకు ఏ హాస్టల్లో ఎలాంటి మళ్లీ ఆహార విషయంలో ఎలాంటి కల్తీ ఎక్కడ కూడా జరగలేదు కానీ ఈనెల 13వ తేదీన కౌడిపల్లి సమీకృత హాస్టల్లో భోజనం తిన్న 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురై వాంతులు విరోచనాలతో ఆస్పత్రి పాలయ్యారు.

ఎమెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టకుండా ఇష్టానుసారంగా నాసిరకం కూరగాయలను కొని డబ్బులు వెనకేసుకునే విధంగా తయారవుతున్న హాస్టల్ సిబ్బంది ఎఇలాంటి వారికి ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలి లేకుంటే వెంటనే సస్పెండ్ చేయాలి తమ సొంత కొడుకులకు గాని కూతుళ్లకు గాని ఇలాంటి ఆహారాన్ని అందిస్తారా అనే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు ఎ నాసిరకం భోజనం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి వాంతులు విరేచనాలు ఎవెంటనే ప్రిన్సిపాల్ ను హాస్టల్ వార్డెన్ సిబ్బందిని సస్పెండ్ చేసి కొత్త సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-ఇలాంటి వారిని శిక్షించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మిగతా 2లో

# సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి:భట్టి విక్రమార్క



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల ప్రారంభించిన సన్న బియ్యం పథకం కింద అమలుకు ఏడాదికి రూ.13,525 కోట్లు వెచ్చిస్తున్నామని, దీనివల్ల 3.10 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మం జిల్లా, మధిర మండలం, మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు. సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురుచూసే రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ ఏడాది ఉగాది నుంచి పంపిణీ చేస్తున్నామని వివరించారు. సన్నధాన్యం బోనస్‌కు రూ.2,675 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు

మిగతా 2లో

# 'స్థానిక' ఎన్నికల్లో విజయం మనదే:హరీశ్‌రావు



ఎంత స్పీడ్ గా కాంగ్రెస్ గెలిచిందో అంతే స్పీడ్ గా గ్రౌండ్లో కుప్ప కూలిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్ లో మెదక్ ఎంఎల్ఎసి డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రతాప్ రెడ్డితో కలిసి ఈనెల 27న వరంగల్‌లో జరిగే భారాస భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం పార్టీ నాయకులతో కలిసి హరీశ్‌రావు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరేవంత్ రెడ్డి వచ్చాకా ఆస్తులు అమ్ముదామన్న, కుదవ పెడదామన్నా వీలులేకుండా పోయిందని, గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని అన్నారు. వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదని ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఇండ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావని..కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీలు ఎగ్గొట్టుడు, అబద్ధాలు చెప్పడం, చెట్లు నరకుడు, బూతులు మాట్లాడుడు.. ఇవి రేవంత్ రెడ్డి బ్రాండ్లు అని అన్నారు.మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా వంటి అనేక పథకాలు కెసిఆర్ బ్రాండ్లు అని అన్నారు. చెట్లు పెట్టుడు కెసిఆర్ వంతు అయితే చెట్లు నరకుడు రేవంత్ రెడ్డి వంతు అని అన్నారు. జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ ఇప్పుడు లేచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. గ్రామాలలో సన్న బియ్యం ఇస్తున్నారని, అందులో 40 శాతం నూకలే అని సహపంక్తి భోజనం పేరిట ఇంటి నుండి

మిగతా 2లో

# ఎస్‌సి వర్గీకరణ అమలుకు ముహూర్తం

**ఏప్రిల్ 14 నుండి అమలులోకి రానున్న చట్టం**

**అంబెడ్కర్ జయంతి రోజున ఉత్తర్వులు**

**దశాబ్దాల డిమాండ్ కు కాంగ్రెస్ సర్కార్ గ్రీన్ సిగ్నల్**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్ : ఎస్‌సి వర్గీకరణ అమలుకు ముహూర్తం ఖరారయ్యి ంది. ఏప్రిల్ 14 నుండి ఎస్‌సి వర్గీకరణ అమలులోకి రానుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి రోజున

మిగతా 2లో

# 2029 ఎన్నికలకు భూభారతి రెఫరెండం



హైదరాబాద్: రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ, హౌ సింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూ భారతి పోర్టల్‌ను రాష్ట్రమంతటా ఒకేసారి ప్రారంభిస్తే తప్పులు సరిచేయడం ఇబ్బంది అవుతుందని, అందుకే తొలుత ప్రయోగాత్మకంగా మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ఈ చట్టాన్ని అమలు చేయబోతున్నామని తెలిపా రు. ఈ మూడు మండలాలలో వచ్చిన సమస్యలను పరిష్కరించి, ఆ ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ తేదీ నాటికి భూ

మిగతా 2లో

సత్యమేవ జయతే



# బాలికల హాస్టల్ లో అల్పాహారం తిన్న 30 మంది విద్యార్థులు అస్వస్థత





**సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలంలోని సమీకృత బాలికల హాస్టల్ లో పలువురు విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఉదయం ఇడ్లీ అల్పాహారంగా స్వీకరించిన విద్యార్థులు కడుపునొప్పి. వాంతులతో బాధపడుతుండగా వెంటనే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. అధికారులు నిర్లక్ష్యం పై మండిపడ్డారు. పిల్లలకు అల్పాహారం పెట్టె ముందు వారు తిన్నాక బాగుంటేనే పిల్లలకు అల్పాహారం కానీ భోజనం కానీ పెట్టాలి. నిబంధనలకు విరుద్ధంగా నాసిరకమైన ఫుడ్ ను అందించిన సిబ్బంది పై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్

ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చినా కూడా వారి ఆదేశాలను పాటించకుండా

నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. ఇదివరకు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. అయినప్పటికీ, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు

కల్తీ ఆహారం పెట్టడం వల్లనే

పిల్లలకు వాంతులు విరోచనాలు, వచ్చాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. కనీసం

హాస్టల్ వార్డెన్ కానీ ప్రిన్సిపాల్ కానీ, ఎప్పటికప్పుడు వంటశాలను తనిఖీ చేయాల్సిన బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉన్నది. 30 మంది విద్యార్థులకు ఏమి జరిగినా పూర్తి బాధ్యత హాస్టల్ వార్డెన్ ప్రిన్సిపల్ పైనే ఉంటుందని తక్షణమే వారిని బదిలీ చేయాలంటూ బాధితుల తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నారు. ప్రస్తుతం పిల్లలకు వైద్యం అందిస్తున్న

ఆస్పత్రి సిబ్బంది బహుశా ఇడ్లీ పిండిలో నాణ్యత లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. అసలు ఈ హాస్టల్ లో నాసిరకమైన కూరగాయలు తక్కువ ధరకు కొని మిగతా డబ్బులు వెనకేసుకుంటున్నారని సమాచారం. వెంటనే జిల్లా కలెక్టర్ డీఈఓ ఎంఈఓ ఈ సమీకృత హాస్టల్ సందర్శించి పూర్తి వివరాలను సేకరించి ఫుడ్ పాయిజన్ కు కారణమైనటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేసి వారి స్థానంలో వేరే వాళ్లను అపాయింట్మెంట్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎస్సి వర్గీకరణ అమలుకు ముహూర్తం ఖరారు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న వర్గీకరణ అంశం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అమలులోకి తెచ్చామని ఆయన తెలిపారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో ఎస్సి వర్గీకరణపై వేసిన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశమై ఎస్సి వర్గీకరణ చట్టానికి తుది రూపం ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించిన ఎస్సి వర్గీకరణ తొలి ప్రతిని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు.మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు సబ్ కమిటీ ఉపాధ్యక్షుడు దామోదరం రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు ఎస్సి వర్గీకరణ ఒన్ మెన్ కమిషన్ కు అధ్యక్షత వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, ఎస్సి అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ మక్తర్ ఆధ్వర్యంలో కమిషన్ రూపొందించిన సిఫారసులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మంత్రివర్గ ఉపసంఘం వర్గీకరణ చట్టాన్ని ఆమోదించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను 59 ఎస్సి ఉప కులాల మధ్యన ఉన్న అంతర్గత వెనుకబాటు తనాన్ని ఆధారం చేసుకుని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు. మొదటి గ్రూప్ లో 15 ఉప కులాలు అత్యంత వెనుకబాటుతనంలో ఉండగా, ఆ 15 కులాల జనాభా 3.288 శాతంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఆ జనాభా ఆధారంగా వీరికి ఒక్క శాతం రిజర్వేషన్లు వర్తింప జేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

రెండవ గ్రూప్ లో రిజర్వేషన్ల ఆధారంగా అంతంత మాత్రం లబ్ధిపొందిన ఉప కులాలు 18 ఉన్నాయని ఎస్సి జనాభాలో ఈ 18 కులాల జనాభా 62.74 శాతంగా ఉన్నందున వీరికి 9 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇక మూడో గ్రూప్ లో పై రెండు గ్రూప్ లతో పోల్చి చూసినప్పుడు ఒకింత ముందున్న 26 కులాల జనాభా 33.963 ఉండగా వారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన చెప్పారు.

ఎస్సి వర్గీకరణ పై భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జస్టిస్ షమీమ్ అక్తర్ ఎక్కసభ్య కమిషన్ నియమించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఎస్సి ఉప కులాల సామాజిక, ఆర్థిక స్థితి గతులపై లోతుగా అధ్యయనం చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 8,600 పైగా వినతులు స్వకరించినట్లు ఆయన వివరించారు. ఎస్సి కులాల జనాభా ఆర్థిక, ఉద్యోగ,ఉపాధి,విద్యా అవకాశాలపై సమగ్రమైన సమాచారాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆ తరువాత క్రమంలో కొత్తగా ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ డిమాండ్ దశాబ్దాలుగా నానుతూ వచ్చిందన్నారు. సుదీర్ఘ కాలంగా చట్టసభలలో ప్రాతినిధ్యం వహించిన తాను ఈ అంశాన్ని 1999 ప్రాంతంనుండి ప్రతీ శాసనసభ సమావేశాలలో ప్రత్యక్షంగా చూశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించి చిత్తశుద్ధిని చాటు కున్నామన్నారు. అందుకు అనుగుణంగానే తెలంగాణా శాసనసభలో వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించుకోవడంతో పాటు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదించిన విషయాన్ని ఆయన ఉటంకించారు. కమిషన్ ప్రతిపాదించిన క్రిమిలేయర్ ప్రతిపాదనను సైతం తిరస్కరించినట్లు ఆయన తేల్చి చెప్పారు. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉప కులాల హక్కులను హరిస్తే ఏర్పడబోయే పరిణామాలను గమనించి వర్గీకరణ ధర్మబద్ధంగా ఉండేలా తుది రూపు నిచ్చినట్లు ఆయన చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో ఎస్సి ల జనాభా 17.5 శాతానికి చేరిందని 2026 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం ఎస్సిలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను పెంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం యోచన చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి:భట్టి విక్రమార్క

చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని అన్నారు. గత పాలకులు రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తమ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని అన్నారు. ఇవేకాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో కోటి రేషన్ మంది కార్డుదారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేదల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకితభావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు.

కనీవినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోందని తెలిపారు. ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు.. సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,675 కోట్లు వెచ్చిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం రూ.21 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్‌గా రూ.2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం రూ.12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం రూ.9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి శాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. వరుస సెలవులు, వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఈనెల 14 వరకు పెంచామని, మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటివరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్‌ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు వివరించారు. సమావేశంలో వైరా ఎంఎల్ఎ రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు ఛైర్మన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికల్లో విజయం మనదే:హరీశ్‌రావు

క్యారెజ్ తీసుకొని బిల్డప్ ఇస్తూ ఫొటోలకు ఫోజులు ఇస్తున్నారని మండిపడ్డారు. నూకలు లేకుండా గురుకులాలకు కెసిఆర్ ఏ విధంగా సన్న బియ్యం ఇచ్చారో దమ్ముంటే అదేవిధంగా ఇవ్వండని సవాల్ విసిరారు. వడ్లు కొనమని అడిగితే.. నూకలు బుక్కండి అన్నది బిజెపి ప్రభుత్వం అయితే నూకలు ఉన్న బియ్యం ప్రజలకు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు. లోకల్ బాడీ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు లాభం అవుతుందని, కష్టపడి పనిచేస్తే మీ అందరికీ అవకాశాలు వస్తాయని మీ అందరికీ తన సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని అన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది హాజరు కావాలని కెసిఆర్ మనకు టార్గెట్ ఇచ్చారని అన్నారు. నాయకులు సమావేశానికి కార్లలో కాకుండా కార్యకర్తలతో బస్సులో రావాలని ప్రతి ఒక్కరు కష్టపడి మీటింగ్ సక్సెస్ అయ్యే వరకు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపార నష్టం

**పలుచోట్ల నేలవాలిన పంటలు**

**మార్కెట్ యార్డులు, కొనుగోలు**

**కేంద్రాల్లో తడిసిన ధాన్యం**

**మామిడి, మిర్చి పంటలకు**

**నష్టం ఆందోళనలో రైతాంగం**

**ఈదురుగాలులకు పలు**

**గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు**

**అంతరాయం**



హైదరాబాద్: రాష్ట్రంలోని ఖ మ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిసాయి. అక్కడక్కడ రాళ్ళతో కూడిన వర్షం ప డింది. ఈదురుగాలులతో పలు గ్రామాల్లో విద్యు త్ సరఫరా నిలిచిపోయింది. చాలా గ్రామాల్లో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఈదురుగాలులు, ఉరుములు, మె రుపులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మక్కల కుప్పలపై వేసిన పట్టాలు ఎగిరిపోయాయి. నిం డు వర్షంలో పట్టాలను కాపాడుకునేందుకు రై తులు తిప్పలు పడ్డారు. కల్లూరు మండలంలో అకాల వర్షం, భారీ ఈదురు గాలులతో వరి పంట నేలవాలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని కొనుగోలు కేం ద్రం వద్ద కొంతమంది రైతులు ఆరబోసిన ధా న్యం తడిసిపోగా, మరికొంతమంది రైతులు పెద్దవాగు ప్రాంతంలో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. ఇంకా కొందరు రైతులు వరికోత కోయకపోవడంతో పంటలు నేలకొరిగాయి. సూర్యాపేట జిల్లా, తిర్మలగిరి, నాగారం, అర్వపల్లి మండలాల్లో గాలి, వడగండ్ల వర్షంతో బీభ త్సం.. సృష్టించింది. రైతులు ఆరుగాలం కష్టం చేసి పంటచేతికి వచ్చే సమయంలో పంట నేలరాలిపోవడంతో గోసపడుతున్నారు. ఆదివా రం సాయంత్రం జాజిరెడ్డిగూడెం, నాగారం, తి రు మలగిరి మండలాల్లో భారీ ఈదురు గాలులతో సాయంత్రం

వర్షం కురిసింది. గాలి దుమారానికి మామిడికాయలు రాలి భారీ నష్టం జరిగింది. నాగారం మండలంలోని నర్సింహ్ములగూడెం రహదారిపై భారీ వృక్షం నేలకూలడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందుల ఎదురయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోగా అకస్మాత్తుగా గాలిదుమారం, వడకండ్ల వాన బీభత్సంతో ధాన్యాన్ని రాశులు చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరి చేను కోసే సమయానికి గాలి దుమారానికి వరి పంట మొత్తం నేల కొరిగి మూడు మండలాల్లో భారీ నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలంలో చిట్యాల, గుర్రెవుల, కన్నాయిగూడెం వివిధ గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన రాళ్ల వర్షం దంచి కొట్టడంతో పరిపంట నేలమట్టమైంది. ఆరబోసిన మిర్చి కల్లాల్లో తడిసి ముద్దయ్యింది. చేతికందేలోపే పంట నేలపాలు అవ్వడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.. జనగామ జిల్లాలోని ఆయా మండలాల్లో ఆదివారం కురిసిన వడగళ్ల వానకు తీవ్రపంట నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో ఉన్న వరిపంటతోపాటు మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి, లింగాల ఘనపురంమండలం శామీర్‌పేట, సిద్దెంకి, ఎల్లంల గ్రామాల్లో మునుపెన్నడూ ఎరుగని స్థాయిలో వడగళ్లు కురిశాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వడగళ్ల వానకు మార్కెట్ యార్డుకు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం తడిసిముద్దయింది.

# అన్నాడీఎంకే బిజెపి కలిస్తే సరిపోదా..? కమలనాథుల నెక్ట్స్ ప్లాన్ ఏంటి..?

అన్నాడీఎంకే బిజెపి కలిస్తే సరిపోదా..? కమలనాథుల నెక్ట్స్ ప్లాన్ ఏంటి..?

2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు కుదరడం కీలకంగా మారింది. అయితే, అన్నాడీఎంకేలోని అంతర్గత విభేదాలను పరిష్కరించడం బీజేపీకి ఇప్పుడు సవాలుగా మారింది. అన్నాడీఎంకేలోని మూడు వర్గాలను ఒకతాటిపైకి తీసుకొస్తేనే బలమైన డిఎంకెను కొట్టగలమని కమలనాథులు భావిస్తున్నారు. తద్వారా చల్లాచెదురైన అన్నాడీఎంకే ఓటు బ్యాంకును ఒకటి చేర్చి.. ఎలాగైనా తమిళనాడులో అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది.

తమిళనాట ఎన్నికలకు ఇంకా 11 నెలల సమయం ఉంది.. అయినా ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది.. అందుకు బీజేపీయే తొలి అడుగు వేసింది. అన్నా డిఎంకెతో పొత్తు ఒప్పందం కుదుర్చుకుంది. 2026లో తమిళనాట అధికారమే లక్ష్యంగా కసితో పనిచేస్తోంది బీజేపీ.. అందుకు అన్నాడీఎంకేతో పొత్తు ఒక్కటే సరిపోతుందా..? అధికార డీఎంకేని ఢీకొట్టాలంటే ఇది ఒక్కటి మాత్రం సరిపోదు.. ఇంకా చేయాల్సిన కసరత్తు ఏంటి..తమిళనాట రెండే పార్టీలు మార్చిమార్చి అధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయి. అయితే 2021 కి ముందు జరిగిన ఎన్నికలు ఒక లెక్క.. ఆ తర్వాత ఇప్పుడు జరగనున్న ఎన్నికలు మరో లెక్క.. 2021 కి ముందు డిఎంకె ని కరుణానిధి, అన్నాడిఎంకెను జయలలిత లీడ్ చేస్తూ వచ్చారు. ఇద్దరి మరణానంతరం అక్కడి లెక్కలు కాస్త మారినట్టే కనబడుతున్నాయి. అప్పటిదాకా ఆ రెండు పార్టీలకు వారిద్దరే పెద్ద బలం.. కానీ తాజా పరిస్థితుల్లో పార్టీని లీడ్ చేస్తున్న వారితో పాటు కూటమి పార్టీల బలం కూడా తోడైతే తప్ప అధికారాన్ని దక్కించుకునే పరిస్థితి లేదు. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 53% ఓట్లతో మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లో డిఎంకె కూటమి 159 స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి 75 స్థానాలు గెలుచుకుని 39% ఓటు బ్యాంకును దక్కించుకుంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపితో దూరమై బరిలో నిలిచిన అన్నాడీఎంకే ఓటు బ్యాంకు కేవలం 23 శాతానికి పరిమితమైంది.. ఈసారి బలమైన కూటమిగా బరిలోకి వెళితే తప్ప డిఎంకెను గట్టిగా ఢీకొట్టే పరిస్థితి నెలకొంది. బిజెపి కూడా ఎప్పటినుంచో తమిళనాడులో అధికారంలోకి




రావాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది.

ఇందులో భాగంగా తాజాగా అమీత్ షా ఆధ్వర్యంలో అన్నాడీఎంకే, బిజెపిల మధ్య మరోసారి పొత్తుపై ఒప్పందం కుదిరింది. బిజెపితో ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే అన్నాడీఎంకే కూటమి నుంచి ముస్లిం మైనారిటీ పార్టీ అయిన ఎస్డిపిఐ బయటకు వచ్చింది. ఆ వెంటనే డిఎంకెను కూడా కలిసి మద్దతు ప్రకటించింది. ఇది ఒక రకంగా అన్నాడిఎంకే కూటమికి నష్టం కలిగించే అంశమని చెప్పొచ్చు. తమిళనాడులో ఇప్పటిదాకా బలమైన పార్టీలుగా ఉన్న డీఎంకే, అన్నాడీఎంకే మిత్ర పక్షాలతో కలిసి ఎన్నికల బరిలోకి వెళ్లి ఏదో ఒక పార్టీ అధికారంలోకి వస్తున్న పరిస్థితులను చూశాం. అంటే ఓ రకంగా డీఎంకే లేదా అన్నాడీఎంకే రెండు పార్టీల మధ్యే అధికారం దూబూచలాడుతోంది. కానీ ఈ ఎన్నికల్లో నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కూడా బలంగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాలు చేస్తోంది.

డిఎంకెను గట్టిగా కొట్టాలంటే ఇప్పుడున్న బలం ఎన్డీయే కూటమికి సరిపోదు. ఇంకా వివరంగా చెప్పాలంటే.. ఒకప్పటి అన్నాడీఎంకే ఇప్పుడు మూడు ముక్కలుగా విడిపోయి ఉంది. జయలలిత నెచ్చెలి శశికళ మేనల్లుడు స్థాపించిన అమ్మ మక్కల్ మున్నేట్రకలగం పార్టీ ఒకవైపు, రంగస్వామి లీడ్ చేస్తున్న అన్నాడీఎంకే ఒక వర్గంగా, జయలలితకు నమ్మిన బంటుగా పేరున మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వం పార్టీ నుంచి బహిష్కరణకు గురై సొంత గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి మంచి ఓటు బ్యాంకును సాధించారు.

మూడు ముక్కలుగా చీలిపోయిన అన్నాడీఎంకేలోని ఈ ముగ్గురు ఒక తాటిపైకి వస్తే డిఎంకెను ఢీకొట్టి అధికారంలోకి వచ్చేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉంటాయనేది రాజకీయ విశ్లేషకులు మాట. పొత్తులపై చర్చలు జరిగినప్పుడు.. బిజెపి నుంచి కూడా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామికి ఇదే విషయం చెప్పినట్టు సమాచారం. అయితే పొత్తుల అంశం గురించి మాట్లాడే సందర్భంలో అమిత్ షా ఈ విషయంపై మాట్లాడుతూ అన్నాడీఎంకే అంతర్గత విషయాల్లో బిజెపి జోక్యం చేసుకోదని చెప్పారు. కానీ తెరవెనుక మాత్రం శశికళ, ఓపిఎస్ అందరినీ కలుపుకొని వెళ్లడమే మంచిది అన్న ఆలోచనలో బిజెపి ఉన్నట్టు తెలుస్తోంది. మరి అన్నాడీఎంకేలో చీలికలుపేలికలైన వర్గాలను మళ్లీ ఒకటిగా చేర్చడంలో కమలనాథులు ఏ మేరకు విజయం సాధిస్తారో వేచిచూడాల్సిందే..